www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 357 | Rangareddy | Editor : Yela Purushotham | 16 Monday,March,2026 | Pages : 4+ | Price : 3/-

## జ్యోతిష్యానికి ఆదరణ తగ్గలేదు



హైదరాబాద్ మార్చ్ 15 (నగరనిజం న్యూస్ ); , సాంకేతిక రంగాల పరంగా అభివృద్ధి చెంది నప్పటికీ జ్యోతిష్యానికి ఆదరణ తగ్గలేదని ఎన్ ఎస్ ఆస్ట్రో సంస్థ నిర్వాహకులు నర్సింహా చారీ పేర్కొన్నారు. ఆదివారం పబ్లిక్ గార్డెన్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ అడిటోరియంలో నాగోల్ బండ్లగూడ కు చెందిన శనిగల నవీన్ కుమార్ శర్మకు జ్యోతిష్య వాస్తు బ్రహ్మ పురస్కారాన్ని అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జ్యోతిష్య శాస్త్రన్ని ప్రజలకు చేర వేయడంలో నవీన్ కుమార్ శర్మ కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనేక సంవత్సరాలు గా గ్రహ పతులు, నక్షత్రాల ఆధారంగా ప్రజలకు మార్గదర్శకత్వం అందిస్తూ జ్యోతిష్యం పై అవగాహన పెంచుతున్నారని తెలిపారు. అవార్డు పొందిన నవీన్ కుమార్ శర్మ మాట్లాడుతూ జ్యోతిష్యం భారతీయ సంస్కృతి లో ముఖ్యమైన శాస్త్ర మని తెలిపారు. ఈ రంగంలో మరింత పరిశోదనలు జరగాలని యువత కూడా జ్యోతిష్యం పై ఆసక్తి చూపాలని సూచించారు. కార్యక్రమం లో పలువురు జ్యోతిష్య పండితులు ఆయన కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**



ఇబ్రహీంపట్నం, మార్చి 15 ( నగరనిజం ) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కప్పపహాడ్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి గీత రాములయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుతల సతీష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బూడిద రాజిరెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ జంగయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా చల్లగా ఉండాలి

**కర్మన్ ఘట్ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ రఘుమారెడ్డి**



ఇబ్రహీంపట్నం, మార్చి 15 ( నగరనిజం ) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కర్మన్ ఘట్ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ రఘుమారెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆయన హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుమా రెడ్డి మాట్లాడుతూ... శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కప్పపహాడ్ గ్రామాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో గ్రామానికి పూర్తిగా ఆధ్యాత్మికం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాఘుమా రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చేతల్ల జంగయ్య, ఆలయ కమిటీ చైర్మన్ బూడిద రాజిరెడ్డి, గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి పుస్తె మెట్టెలు అందజేసిన కోన రాజశేఖర్ దంపతులు

## ఎమ్మెల్యే జియంఆర్ ఆదేశాలతో అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న జీకేఆర్ ఫౌండేషన్



మార్చి 15,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ జిల్లా దేవరకద్ర మండలంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన రాజశేఖర్ అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్నారు.తాజాగా అడవిఅజిలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి హనుమంతు,అనంతమ్మ కుమారుడు రాఘవేందర్ భారతి వివాహం సందర్భంగా పుస్తెమెట్టలు కావాలని జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ ను అడగక వెంటనే స్పందించి ఆదివారం రోజు పుస్తెమెట్టలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కోన రాజశేఖర్ దంపతులకు రాఘవేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల నుంచి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్న కొన రాజశేఖర్ ను పలువురు అభినందించారు.

## శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హై డ్రామా

**డ్రగ్స్ కేసు నేపథ్యంలో అర్ధరాత్రి పైలెట్ రోహిత్ రెడ్డి సహా నిందితులను శంషాబాద్ పీఎస్ కు తరలించిన పోలీసులు**

**మీడియా కంట పడకుండా నిందితులను తరలించిన పోలీసులు**






రాజేంద్రనగర్, మార్చి 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని మొయినాబాద్ లో సంచలనం సృష్టించిన డ్రగ్స్ పార్టీ నేపథ్యంలో ఆదివారం నాడు శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హై డ్రామా చోటుచేసుకుంది. మొయినాబాద్ లోని పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ లో శనివారం అర్ధరాత్రి పైలట్ రోహిత్ రెడ్డి సహా పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు డ్రగ్స్ పార్టీ నిర్వహించడం సంచలనం సృష్టించింది. అయితే అర్ధరాత్రి పైలెట్ రోహిత్ రెడ్డి సహా నిందితులను అరెస్టు చేసిన తెలంగాణ ఈగల్ టీం..... నిందితులను శంషాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హై డ్రామా చోటుచేసుకుంది. రోహిత్ రెడ్డి తో పాటు నిందితులందరినీ శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో ఉంచారని తెలుసుకున్న మీడియా ప్రతినిధులు ఆదివారం ఉదయం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అయితే పోలీస్ స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులను గుర్తించిన పోలీసులు.... నిందితులందర్నీ మీడియా కంట పడకుండా తరలించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**తుర్కగూడ గ్రామ సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి**

**పారిశుద్ధ్య కార్మికుల సేవలకు సత్కారం**




ఇబ్రహీంపట్నం, మార్చి 15 ( నగరనిజం ) : పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం వారు చేస్తున్న అమూల్యమైన సేవలను కొనియాడుతూ.. వారికి సానిటరీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అత్యంత కీలకమని తెలిపారు. ఎండా వానా తేడా లేకుండా గ్రామ శుభ్రత కోసం వారు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. వారి కష్టానికి గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలపాలన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి ఆరోగ్యానికి కలిగే అనర్థాలను తెలిపారు. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ సంచుల స్థానంలో జ్యూట్ బ్యాగులు లేదా పేపర్ బ్యాగులను ఉపయోగించాలన్నారు. ప్లాస్టిక్ మనిషి జీవితంలో ఒక విషంలా మారిందన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు మద్దెల శ్రీకాంత్, మద్దెల జలంధర్, దేరంగుల శ్రీనివాస్, మంద పవన్ కుమార్, మంద పుష్పలత, ఏనుగు మంగమ్మ, వరికుప్పల కల్పన, గ్రామపంచాయతీ కార్యదర్శి మనీషా, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.





ప్రజా నాయకులు, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలతొట్టిని అందజేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట్ మండల మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

రంగారెడ్డి ప్రతినిధి / నగరనిజం:

# నమ్మించి వంచించిన కేటుగాళ్లు ఆశ్రయం ఇచ్చిన ఇంటికే కన్నం

**24 గంటల్లోనే నిందితులను అరెస్ట్ చేసిన బాలానగర్ పోలీసులు**







కుత్బుల్లాపూర్, 15 (నగర నిజం ప్రతినిధి):నమ్మకాన్ని వమ్ము చేస్తూ ఆశ్రయం ఇచ్చిన ఇంటికే కన్నం వేసిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని చెప్పి బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందిన మహిళ, అదే ఇంట్లో ఉన్నవారికి మత్తు పదార్థం ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసి తన అనుచరులతో కలిసి లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు దోచుకుని పరారైన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదు మేరకు వెంటనే రంగంలోకి దిగిన బాలానగర్ పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో వేగంగా దర్యాప్తు చేపట్టి కేసు నమోదైన 24 గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్ట్ చేసి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు.బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం... బాలానగర్ పరిధిలోని ఆదర్శ్ నగర్ ప్రాంతానికి చెందిన యర్రమిల్లి హిమ బిందు వద్దకు ఆమె దూరపు బంధువైన చేరకుపల్లి లక్ష్మి సర్వాణి (35) కొద్దిరోజుల క్రితం వచ్చింది. తాను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, కొంతకాలం ఉండడానికి చోటు ఇవ్వాలని కోరడంతో మానవత్వంతో హిమ బిందు ఆమెకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించారు. కుటుంబ సభ్యులు కూడా ఆమెను బంధువుగా భావించి సానుభూతితో ఆదరించారు.అయితే ఈ అవకాశాన్ని లక్ష్మి సర్వాణి దుర్వినియోగం చేసింది. ఇంట్లో ఉన్నవారి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని ఇంట్లో ఉన్న విలువైన బంగారు, వెండి ఆభరణాలపై కన్నేసింది. ముందుగానే పథకం రచించి తన అనుచరులతో కలిసి ఇంటిని దోచుకోవాలని కుట్ర పన్నింది. ఈ క్రమంలో ఈ నెల 13వ తేదీన ఇంట్లో ఉన్నవారు అప్రమత్తంగా లేని సమయంలో వారికి మత్తు పదార్థం కలిపిన ఆహారం లేదా పానీయం ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసింది.ఇంట్లో ఉన్నవారు స్పృహ కోల్పోయిన తర్వాత లక్ష్మి సర్వాణి తన సహచరులైన పర్వతం కిరణ్ కుమార్ (30), కొనపర్తి యశ్వంత్ (19), భారడి దిలీప్ (23) మరియు మరో వ్యక్తి శివ సహాయంతో ఇంట్లోని అల్మారాలను తెరిచి అందులో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోచుకున్నారు. అనంతరం ఎవరూ గుర్తించకుండా అక్కడి నుంచి పరారయ్యారు.కొంతసేపటి తరువాత బాధితులు స్పృహలోకి వచ్చి ఇంట్లో ఉన్న ఆభరణాలు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే బాలానగర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న బాలానగర్ క్రైమ్ బృందం పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించడంతో పాటు సెల్ టవర్ డేటా, కాల్ వివరాలు వంటి సాంకేతిక ఆధారాలను విశ్లేషించింది. నిందితుల కదలికలను గుర్తిస్తూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టింది.పోలీసుల వేగవంతమైన చర్యల ఫలితంగా నిందితులు తప్పించుకునేలోపే వారిని గుర్తించి శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో ప్రధాన సూత్రధారి అయిన చేరకుపల్లి లక్ష్మి సర్వాణితో పాటు ఆమెకు సహకరించిన పర్వతం కిరణ్ కుమార్, కొనపర్తి యశ్వంత్, భారడి దిలీప్లను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా ఈ కేసులో మరో నిందితుడైన శివ ప్రస్తుతం పరారీలో ఉండగా అతని కోసం గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి పోలీసులు భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు రూ. 15.50 లక్షల విలువైన ఆభరణాలు మరియు వస్తువులు రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. అందులో సుమారు 30 తులాల బంగారు ఆభరణాలు, 2.3 కిలోల వెండి వస్తువులు, నాలుగు సెల్ ఫోన్లు ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న సొత్తును పోలీస్ స్టేషన్కు తరలించి కేసుకు సంబంధించిన ఆధారాలుగా నమోదు చేశారు.ఈ కేసులో పోలీసులు చూపిన చాకచక్యం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. కేసు నమోదైన 24 గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్ట్ చేసి భారీగా సొత్తును రికవరీ చేయడం పోలీసుల వేగవంతమైన చర్యలకు నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో పనిచేసిన క్రైమ్ బృందాన్ని ఏసీపీ నరేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. దర్యాప్తులో చురుకుగా పనిచేసిన పోలీసు సిబ్బందికి నగదు పురస్కారాలను కూడా అందజేశారు. నేరాలను అరికట్టడంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.


# బొల్లారం డివిజన్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు



నగర నిజం మార్చి 15:పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారం డివిజన్‌లో మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఆయనతో పాటు ఎం.ఎల్.సీ శాంబీపూర్ రాజు, పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సోదరభావం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మతాల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పరం సహకారం, స్నేహభావంతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం

**శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్**





కుత్బుల్లాపూర్, 15 (నగర నిజం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికీ తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రమేష్ ఆమెకు పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె నాయకత్వంలో మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో కృషి చేస్తోందని, మహిళలకు రాజకీయ రంగంలో మరింత అవకాశాలు కల్పించడంలో పార్టీ ముందుంటుందని ఆయన తెలిపారు. ఎర్రబెల్లి స్వర్ణ తన కొత్త బాధ్యతల్లో మరింత చురుకుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, రజిత, రాధా, కల్పన, శైలజ తదితరులు పాల్గొని ఎర్రబెల్లి స్వర్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.



# మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలి

**పెబ్బేటి శంకర్ తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్**



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మార్చి 15 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని పెబ్బేటి శంకర్ తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో 986 మంది ఎక్స్ గ్రేషియో రూ.50 కోట్లు ఈ బడ్జెట్లో నే కేటాయించాలని నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్ మాట్లాడుతూ...మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి 2026-27 బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో 986 మంది మత్స్యకారులు చనిపోయి, ఆ కుటుంబాలు ఎక్స్గ్రేషియా కేటాయించాలని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇన్సూరెన్స్ తో పాటు మరో ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో చెల్లిస్తామని తేదీ 21 ఏప్రిల్ 2017 సంవత్సరం జీవో నెంబర్ 6 ను విడుదల చేసి చట్టం చేసినారు, కానీ చనిపోయిన 986 మంది మత్స్యకార కుటుంబాలకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వక పోవడం చాలా బాధాకరం. మరొక విషాదకరమైన విషయం ఏమిటంటే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలోనే 2020 కరోనా సమయంలో రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్ కంపెనీకి చెల్లించాల్సిన ప్రీమియం చెల్లించకపోవడం వల్ల ఆ సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవ్వరికీ ఇన్సూరెన్స్ కంపెనీ వారు గ్రూప్ యాక్సిడెంట్ స్కీమ్ నష్టపరిహారం కూడా ఇవ్వలేదు. కరోనా సమయంలో చనిపోయిన మత్స్యకారులు ఎవరికీ ఇన్సూరెన్స్ రాలేదు. ఇన్సూరెన్స్ రాకపోవడం వల్ల ఎక్స్ గ్రేషియో కూడా ఇవ్వమనే కండీషన్తో తీవ్ర నష్టంతో ఆ కుటుంబాలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ సంఘటనపై ఆనాటి ప్రభుత్వం ఎలాంటి విచారణ చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం. మత్స్యకారులంటే ప్రభుత్వాలకు పాలకులకు అధికారులకు ఎంత చిన్నచూపు ఈ ఘటనను బట్టి మాకు అర్థం అవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదు. ఫలితంగా ఈ వృత్తిని నమ్ముకున్న లక్షలాదిమంది మత్స్యకారులు ఆర్థికంగా ఎదగలేక పేదరికంలో అనేక ఇబ్బందులు గడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడుదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు వారి ప్రయోజనాలను కాపాడుతున్నారు, మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు మంచి పోషక ఆహారాన్ని దేశానికి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయంగా రావాల్సిన వాటా దక్కటం లేదు. కనీసం ఈ ఏడాదైనా 2026 - 27 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో మత్స్య పరిశ్రమకు 5000 కోట్ల రూపాయలు కేటాయించడంతోపాటు పెండింగ్ ఎక్స్ గ్రేషియోకు చెల్లించాల్సిన 50 కోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని మత్స్యకారులకు న్యాయం చేయాలని దశలవారీగా ఆందోళనలు చేయాలని తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. జిల్లాలో మంత్రులు/ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని, గేట్ టు గేదర్ / రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలి. మార్చి 17న హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మత్స్యకారులు బారీగా పాల్గోని జయప్రదం చేయాలని టిఎంకెఎంటిఎస్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో జి లక్ష్మయ్య, జి వెంకటేష్ ,ఎం శివుడు, జి రాముడు, పి నరేష్, ఎస్ లోకేష్, పీ నరసింహ, పి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హయత్ నగర్ మండలాధ్యక్షురాలు వరలక్ష్మి



ఎల్బీనగర్, మార్చి 15(నగర నిజం) : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హయత్ నగర్ మండలాధ్యక్షురాలు వరలక్ష్మి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హయత్ నగర్ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలిగా చుంచు వరలక్ష్మిని నియమిస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర యాదవ్ గారు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. ఇంటి స్థలం, ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. నాపై నమ్మకంతో అధ్యక్షురాలి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం యాది రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జోర్కా రామ్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆడాల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క జంగయ్య గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్రో ఎక్స్‌ప్రెస్ ఛార్జీలతో డీలక్స్ బస్సు ప్రయాణం



హయత్ నగర్, 15 మార్చి (నగర నిజం) :ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆర్టీసీ ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నట్లు హయత్ నగర్ డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు ఛార్జీలతోనే మెట్రో డీలక్స్ బస్సులో ప్రయాణించే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.వేసవి కాలంలో ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా తక్కువ ఛార్జీలతోనే గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రయాణికులు ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు.హయత్ నగర్ బస్ స్టాండ్ నుంచి 290యూ మార్గంలో సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టాండ్ వరకు ప్రతి 15 నిమిషాలకు ఒక మెట్రో డీలక్స్ బస్సు నడుస్తోందని తెలిపారు. అలాగే హయత్ నగర్ నుంచి మెహిదీపట్నం మీదుగా పటాన్ చెరువు వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక మెట్రో డీలక్స్ బస్సు నడుపుతున్నట్లు వివరించారు.ఈ సదుపాయం ద్వారా ప్రయాణికులు తక్కువ ఛార్జీలతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని పొందగలరని డిపో మేనేజర్ విజయ్ పేర్కొన్నారు.

# వెలిమలలో వైభవంగా శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు




నగర నిజం మార్చి 15 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం వెలిమల గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ మాస బహుల దశమి (శుక్రవారం) ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం నాటి రథోత్సవంతో పరాకాష్టకు చేరుకున్నాయి.బ్రహ్మోత్సవాల తొలిరోజు శుక్రవారం గణపతి ప్రార్థన, గోపూజ, వరుణ పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించి, రక్షాబంధనం, నాందీస్థాపన వంటి వైదిక క్రతువులను పూర్తి చేశారు. యాగశాలలో అగ్ని ప్రతిష్ఠాపన చేసి గణపతి, నవగ్రహ, వాస్తు మరియు శ్రీ లక్ష్మీ సుదర్శన హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శుభ కన్యా లగ్నంలో స్వామివారి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది.రెండవ రోజు శనివారం నాడు శ్రీ లక్ష్మీ హయగ్రీవ హోమం, విష్ణు పంచాయతన హోమాలతో పాటు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, పుష్పయాగం నిర్వహించారు.ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన దివ్య రథోత్సవం ఆదివారం (ఫాల్గుణ బహుల ద్వాదశి) ఉదయం భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవంగా సాగింది. రథంపై ఊరేగుతున్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం చక్రతీర్థం, బలిప్రధానం, పూర్ణాహుతి మరియు వేదాశీర్వచనం వంటి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిశాయి.మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి వేళల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ ఉత్సవాలను శ్రీమతి ఒగ్గు సుచరిత కొమరయ్య, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల రవీందర్ రెడ్డి సమక్షంలో దేవస్థాన కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ప్రతి సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.




# పాశమైలారం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



నగర నిజం మార్చి 15సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, మాజీ జడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, కౌన్సిలర్లు సంధ్య నవీన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చందు, రాజ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమలానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో మదన్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం





ఎల్బీనగర్, మార్చి 15 (నగర నిజం): 'కమలానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' ఎన్నికలు ఉత్సాహభరితంగా జరిగాయి. కాలనీ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పాత--కొత్తల మేళవింపుతో పోటీ చేసిన "గోకుల మదన్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది." కుర్చీ గుర్తుకు పోటీ చేసిన 'మదన్ రెడ్డి ప్యానెల్' తమ ప్రత్యర్థులపై సుమారు 40 నుంచి 50 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో 'మదన్ రెడ్డి ప్యానెల్‌కు' చెందిన మొత్తం తొమ్మిది మంది సభ్యులు 817 ఓట్లతో విజయం సాధించారు. "కాలనీ ప్రెసిడెంట్‌గా గోకుల మదన్ రెడ్డి" ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలానగర్ కాలనీ అభివృద్ధి కోసం ప్రతి నివాసితుని సహకారంతో సమగ్రంగా పనిచేస్తామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. కాలనీ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతాయుతంగా పని చేస్తామని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన ఇతర సభ్యులు ఇలా ఉన్నారు: మిర్యాల గణేశ్వర రావు వైస్ ప్రెసిడెంట్‌గా, అయ్యవారి పుష్పాంజలి వైస్ ప్రెసిడెంట్‌గా, తుమ్మల సుబ్బారావు జనరల్ సెక్రటరీగా, తవుటం సంగ్రామ్ జాయింట్ సెక్రటరీగా, బోయిని లక్ష్మి (అర్చన) జాయింట్ సెక్రటరీగా, జక్కిడి సునీత రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీగా, దంతురి వెంకటేష్ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, చౌదరి దివాకర్ లింగం ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను కాలనీ నివాసితులు అభినందించారు. కాలనీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేసి కమలానగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కొత్త కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్నికల అనంతరం కాలనీ ప్రజలు విజేతలను పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**క్రికెట్ కిట్ తో పాటు పదివేల రూపాయలు అందజేసిన సరోజ్ రెడ్డి**




మార్చి 15,(నగరనిజం ప్రతినిధి)వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామంలో వివేకానంద క్రికెట్ క్లబ్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఆదివారం రోజు హైకోర్టు అడ్వాకెట్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి హాజరై వివేకానంద క్రికెట్ క్లబ్ సభ్యులకు క్రికెట్ కిట్ తో పాటు 10,000 రూపాయలు అందజేసిన అందజేశారు.ఈ సందర్భంగా సరోజ్ రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడా రంగంలో ముందుండాలని,ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సరోజ్ మిత్రమండలి సభ్యులు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సిరాం రాహుల్ గాంధీలు నిజమైన రాజకీయ వారసులు: డాక్టర్ పిడమర్తి రవి



కొల్లాపూర్ మార్చి15 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) భారతదేశానికి కాన్సిరాం రాహుల్ గాంధీ నిజమైన రాజకీయ వారసులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బహుజన పితామహులు మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడమర్తి రవి మాట్లాడుతూ... భారతదేశంలో పేదలకు రాజకీయ వేదికలు సమకూర్చే గొప్ప నాయకులు కాన్షీరామ్ మరియు రాహుల్ గాంధీ మాత్రమేనని పేదలకు ప్రభుత్వ ఫలాలు అందించడమే వారి లక్ష్యం అని అన్నారు. వారు ఇద్దరూ వారసత్వ స్వలాభ కాంక్షలు లేకుండా కేవలం ప్రజల కొరకు మాత్రమే జీవించే గొప్ప వ్యక్తులు అని అన్నారు.కాన్షీరామ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్సిరాం యువతకు ఆదర్శం అని కాన్సిరాం జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్పిఐ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలిగా జీవన్ మాట్లాడుతూ దేశంలో పేదలను ముఖ్యమంత్రిలను, ఎంపీలను ఎమ్మెల్యేను చేసిన ఘనత గారికి దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, దీాఖీ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, ఉపాధ్యక్షులు ఆరెకంటి శ్రీకాంత్, రామ్మోహన్, కౌశిక్, ప్రసాద్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

16 సోమవారం,మార్చి,2026

# ఇల్లు కూలిపోయిన బాధితుడికి అండగా సరోజ్ రెడ్డి

**ఇంటి నిర్మాణం కోసం 30వేల ఆర్థిక సహాయం అందజేసిన హైకోర్ట్ అడ్వకేట్ సరోజ్ రెడ్డి**



మర్చి 15,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం చిన్నవడ్డేమాన్ గ్రామానికి చెందిన వడ్డే గట్టన్న ఇల్లు కొన్ని రోజుల క్రితం కూలిపోయింది.ఈ సమాచారం తెలియడంతో ఇల్లు నిర్మాణం కోసం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న గట్టన్నకు ఇంటి నిర్మాణం కొరకై 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన హైకోర్టు అడ్వకేట్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాము,చిన్న సాయిలు,సంతోష్ రెడ్డి,మహమూద్, మహేందర్,కురుమూర్తి,కృష్ణయ్య నారాయణ,మల్లికార్జున్,సురేష్ నాగరాజు,చంద్రన్న,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**హాజరైన విట్టల్ రెడ్డి**

**పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లీం సోదరులు, మత పెద్దలు..**













నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 15:పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం పాటించే ముస్లింలకు పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పట్టణంలోని ముస్లీం సోదరులతో పాటు ముస్లీం మత పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు హాజరు అయ్యారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి పంజుగుల విఠల్ రెడ్డి హాజరయ్యారు.ఇఫ్తార్ ప్రార్థనల అనంతరం ముస్లీం మత పెద్దలకు ఖర్జూరం తినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ముగిసిన తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి చేసే ఇఫ్తార్ విందు, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను కూడా చాటుతుందని ఆయన అన్నారు. అందరికి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, వెంకట్ రెడ్డి, బషారత్ అలీ, సర్పంచ్ పాండురంగా రెడ్డి, మధుసూదన్ రెడ్డి తో, పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలలో ఉచిత వైద్య శిబిరం



రాయికల్ మార్చి 15 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. బిపి షుగర్ పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. వృద్ధులకు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే తెలంగాణ అభివృద్ధికి బలమైన పునాది

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**









నగర నిజం తాండూర్ పద్ధతి మార్చి 15 :వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మారేపల్లి గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రూ.2కోట్ల 30లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇక్కడ ఉన్న పిల్లలందరూ మీ జీవితంలో అత్యంత ముఖ్యమైన దశలో ఉన్నారు. అదే బాల్యం, ఈ దశలో మీరు తీసుకునే నిర్ణయాలు అలవాట్లు మీ ప్రవర్తన మీ జీవితం ఎలా ఉండాలని నిర్ణయిస్తాయి.విద్యర్థి దశలో ఏ పని మొదలు పెట్టిన నేను చేయగలను అనే నమ్మకంతో పని మొదలు పెట్టండి విజయం మీ సొంతమవుతుందని అన్నారు.ఈ విద్యార్థి దశలోనే మీరు ఏ రంగంలో ఎదగాలనుకుంటున్నారో ఆ రంగంలో విజయం సాధించేవరకు లక్ష్యంను నిర్ణయించుకోండి.మీరు ఏ రోజైతే మీ లక్ష్యంను సాదిస్తారో ఆ రోజు మీబందువులు, మీ స్నేహితులు, మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ సంతోషిస్తారు.అన్నింటికీ మించి మిమ్మల్ని గౌరవిస్తారు.విద్యార్థి దశలో పదవ తరగతి అనేది కేవలం ఒక పరీక్ష కాదు, మీ భవిష్యత్తుకు బలమైన పునాది. ఈ దశలో మీరు చూపే కృషి, క్రమశిక్షణ, పట్టుదల మీ భవిషత్తును నిర్ణయిస్తాయి.పదవ తరగతి, ఇంటర్ పూర్తి అయినా వెంబడే డిగ్రీ, ఇంజనీరింగ్ అనేది కళల ప్రపంచం.ఆ కలలో ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనది విద్య ఒక్కటే..క్రమశిక్షణ లేని చదువు ఎంత చదివినా వాసన లేని పుష్పం వంటిది.మన ప్రభుత్వం సంక్షేమాన్ని కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో చూపుతుంది.ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపుతో అధికారంలోకి వచ్చిన వెంబడే విద్యార్థుల ఆరోగ్యం కోసం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి గుడ్లు, పాలు, పండ్లు వంటి పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవడం జరిగింది ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలో మన పిల్లలు వెనుకబడకూడదనే ఉద్దేశంతో అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోర్డులు, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్ పలు సదుపాయాలను బలోపేతం చేస్తున్నాం.పాత భవనాల మరమ్మత్తులు, కొత్త భవనాల నిర్మాణం, తాగునీరు, కాంపౌడ్ వాల్స్, పరిశుభ్రత, విద్యుత్ వంటి మౌలిక వసతులకై అధిక నిధులు కేటాయిస్తూ వేగంగా పనులు అమలు చేస్తున్నాం.అనంతరం శ్రీ ఆర్య మైసమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎంఆర్.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంగలి సునీత, కోట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్న, వైస్ చైర్మన్' సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, శోభరాణి, లొంక నర్సింలు, మల్లేశం, ఎల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, కెపి రావు, విద్యాలయ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులు, పలు గ్రామాల సర్పంచ్ లు, విద్యార్థులు, నాయకులు ఉన్నారు .



# వార సంత ప్రారంభం



రాయికల్ మార్చి 15 (నగరం నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ప్రజల సౌకర్యం ఆదివారం వారసంత ను గ్రామ సర్పంచ్ ఎం భారి గౌతమి ప్రారంభించారు.ఈ వారసంతలో రైతులు తమ పంటలు ,కూరగాయలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ను విక్రయించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా అవసరమైన వస్తువులను ఒకే చోట కొనుగోలు చేయగలరని తెలిపారు. వార సంత ప్రారంభం కావడంతో గ్రామంలో సందడి నెలకొంది.




**ఇటిక్యాల గ్రామంలో రైతు ఆత్మ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కాటిపల్లి గంగారెడ్డి గారిని గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున ఘనంగా సన్మానించారు**

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బిఆర్ఎస్ పార్టీ విడి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్ జిల్లా : నగర నిజం మార్చి 15 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ని క్యాంపు ఆఫీస్ లో ఆదివారం నాడు బీజినపల్లి మండలం బోరుసుగడ్డ తండా గ్రామం నుంచి గ్రామ సర్పంచ్ కె లలిత రవి నాయక్,ఉప సర్పంచ్ .చావులి చందు ,వార్డ్ మెంబర్లు కేసరి,రాజు ,జ్యోతి ,అనూష గ్రామ నాయకులు బీజినపల్లి మండలం గంగారం పెద్ద తండా గ్రామం నుండి సర్పంచ్ గోపాల్ నాయక్ మరియు వార్డ్ మెంబర్ లు బాధ్య నాయక్,కమ్లా నాయక్ గ్రామ నాయకులు పాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ బుర్రి యాదవ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మడ్డి బాల్ రాం గౌడ్ , మేస్త్రి సంఘం నాయకులు వట్టెపు నాగయ్య లు తిమాజీపేట మండల్ హేమ్లా నాయక్ తండా గ్రామం నుండి సర్పంచ్ కేతావత్ కృష్ణ కుమార్ , గ్రామ నాయకులు తాడూరు మండలం భల్లన్ పల్లి గ్రామ నుంచి సర్పంచ్ భారతమ్మ నరసింహ అద్వారం లో అంబేద్కర్ యువసేన సంఘం నుంచి 50 మంది నాయకులు బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన అనేకమంది ప్రముఖ గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి అధిక సంఖ్య లో చేరిక.కాంగ్రెస్ పార్టీ లోకి అడుగుపెట్టిన వారికిఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కండువా కప్పి, ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మద్దతుతో, నాయకుల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతుంది. గ్రామీణాభివృద్ధికి ఇది కొత్త దిశగా మారుతుంది.అని అన్నారు.

# సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్ కుమార్ చేతుల మీదుగా పారిశుద్ధ్య కిట్ల పంపిణీ





అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 15 (నగర నిజం) బలిజగూడ గ్రామంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులు మరియు గ్రామ సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పారిశుధ్య కిట్లను పంపిణీ చేశారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడటంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "గ్రామ సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్ కుమార్" హాజరయ్యారు. అలాగే ఉప సర్పంచ్ ఉప్పు నరేష్, గ్రామ సెక్రటరీ రహీం పాష పాల్గొన్నారు. వార్డు సభ్యులు బుర్ర రాణి రమేష్, ఇరిగి లావణ్య చిరంజీవి, ఉప్పు నిర్మల శ్రీకాంత్, ఉప్పు జ్ఞానేశ్వర్, బుర్ర మహేష్, మేడి చంద్రకళ జానీ, మేడి దశరథ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య కార్మికులను అభినందించారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్‌హెచ్‌ఓగా రవి బాబు బాధ్యతలు స్వీకారం



హయత్ నగర్, 15 మార్చి (నగర నిజం) : వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా ఎస్. రవి బాబు బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.రవి బాబు గతంలో హైదరాబాద్ కమిషనరేట్‌లో ఎస్ఐగా పని చేశారు. అనంతరం రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇన్స్పెక్టర్‌గా సేవలందించారు. పోలీస్ శాఖలో అనుభవం కలిగిన అధికారిగా గుర్తింపు పొందారు. ఇంతకుముందు వనస్థలిపురం ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన టి.మహేష్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రవి బాబు బాధ్యతలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# శ్రీ గాయత్రి క్యాటరర్స్‌లో రుచికరమైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్










ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ లోని శ్రీ గాయత్రి క్యాటరర్స్ నిర్వాహకులు పెండ్యాల నర్సింహా రావు ఆధ్వర్యంలో ఆదివారం నాడు బైరామల్ గుడాలోని ఈడులకంటి రామ్ రెడ్డి గార్డెన్ లో జరిగిన రిసెప్షన్ లో క్యాటరింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు పెండ్యాల నర్సింహా రావు మాట్లాడుతూ ఈ క్యాటరింగ్ లో మొదట మటన్ హలీం, స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్, చార్ట్ ఐటమ్స్, జ్యూస్లు అతిధులకు అందజేశామని అన్నారు. ఆ తర్వాత వెజ్ అండ్ నాన్ వెజ్ బిర్యానీ, వెజ్ అండ్ నాన్వెజ్ లో అన్ని రకాలైన కర్రీస్, జిలేబి, ఐస్ క్రీమ్లు అతిధులకు అందజేసినట్లు తెలిపారు. మావద్ద వివాహ శుభకార్యాలకు మరి ఇతర కార్యాలకు ఈవెంట్లకు, పార్టీలకు వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్ కోసం ఆర్డర్లు తీసుకుంటామని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి తాము ఈ క్యాటరింగ్ నడుపుతున్నామని 50 మంది నుండి 5000 మందికి మేము వంటలు సమకూరుస్తామని అన్నారు. మా వద్ద ఒక్కసారి ఆర్డర్ చేస్తే మళ్లీ మళ్లీ ఆర్డర్ చేస్తారని ఆ విధంగా మా రుచి ఉంటుందని పేర్కొన్నారు. ఈడులకంటి రామ్ రెడ్డి గార్డెన్ లో ఆదివారం జరిగిన రిసెప్షన్ లో దాదాపుగా 1000 మందికి పైగా అతిథులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారందరూ కూడా రుచి ఎంతో బాగుందని విశేష స్పందన అందించారు. కావున ఒక్కసారి మా శ్రీ గాయత్రి క్యాటరింగ్ ను సంప్రదించి మా ఫుడ్ ను టేస్ట్ చేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కొరకు 9550982490 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఫుడ్ చాలా రుచికరంగా ఉందని, ఇంట్లో చేసుకునే విధంగా హోమ్లీ ఫుడ్ అందజేశారని ఈడులకంటి రామ్ రెడ్డి గార్డెన్ లో జరిగిన వివాహానికి వచ్చిన అతిథులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ క్యాటరింగ్ వాళ్లకి అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని గ్రామాలకు అభివృద్ధి సాధ్యం

### రాష్ట్ర ప్రగతి లో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని
### రాష్ట్ర క్రీడా, పాడిపరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం జడ్చర్ల నియోజకవర్గం లోని ఆదివారం నాడు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి లో పారిశుధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హాస్పిటల్ లో జనరల్ వార్డు లో మాప్ తో శుభ్రం చేశారు. జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి కి విచ్చేసిన మంత్రి కి పోలీసులు గౌరవ వందనం తో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో ప్రధానంగా 10 అంశాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముందుగా మున్సిపల్ చైర్మన్లకు, సర్పంచ్లకు, కౌన్సిలర్లకు, వార్డు సభ్యులకు అవగాహన కల్పించి శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలియజేశారు. కొన్ని యేండ్లు గా మరుగున పసిన అనేక అంశాల పట్ల ఈ కార్యక్రమం ద్వారా పరిష్కారం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతకు ఇదొక ప్రక్షాళన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దీనిపై అందరికీ అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ గడపకు చేరాలని మంత్రి తెలిపారు.అర్రైవ్ –అలైవ్ ప్రోగ్రామ్ ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. రోడ్ల పై వాహనదారులు చేసే చిన్న పొరపాట్ల వల్ల కుటుంబాలు వీధిన పడతాయన్నారు. కార్లు,బైక్ లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ లు తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు.రహదారులపై బ్లాక్ స్పాట్ లు గుర్తించి స్పీడ్ కంట్రోల్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.వాహనాలకు వెనక వైపు రేడియం స్టికర్లు తప్పనిసరిగా అంటించాలని వెల్లడించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాలేకున్నా సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్నామని తెలియజేశారు.గతంలో వరి వేస్తే ఉరి అన్నారని కాని ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో వరి వేస్తే సిరి అనేలా చేశామన్నారు. రైతులు పండించిన వరి పంటకు బోనస్ తో పాటు గిట్టుబాటు ధర ఇచ్చి కొట్టున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా ఇస్తున్నామని గుర్తు చేశారు. మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు.కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం చిత్త శుద్ధి తో పని చేస్తుందన్నారు.స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్ ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ లాంటి పథకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.మీ ఆశీర్వాదం తో ఏర్పడ్డ ప్రభుత్వం మీకు సేవ చేయడానికే ఉందన్నారు మంత్రి.సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా మేమశీదరం కడుపు కట్టుకొని పని చేస్తున్నామని తెలిపారు.మన ప్రాంత బిడ్డ రేవంత్ రెడ్డి సీఎం గా ఉండడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. భూ సేకరణ చేసి భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందిన తర్వాతనే ప్రాజెక్ట్ లు ముందుకు సాగాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చారని స్పష్టం చేశారు.పాలమూరు రంగారెడ్డి అన్ని అనుమతులు తీసుకొని త్వరలో కార్యరూపం దాల్చబోతుందని మంత్రి వెల్లడించారు.రాబోయే రోజుల్ ఈ ప్రాంతం మరో కోనసీమ కావడం ఖాయమన్నారు.మీరిచ్చిన గెలుపుతో మాకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి, మహబూబ్ నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మున్సిపల్ చైర్మన్ పుష్పలత, డీ ఎం హెచ్ ఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూలు జిల్లా : నగర నిజం మార్చి 15 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) : నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఆదివారం నాడు ప్రభుత్వం చేపట్టిన ఇద్దరమ్మా ఇండ్ల పథకంలో భాగంగా ఇద్దరమ్మా ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశానికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన బీజినపల్లి మండలం మంగనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అండగా నిలిచే పార్టీ ఇంద్రమ్మ రాజ్యమే ప్రజా పరిపాలన ప్రభుత్వమని అన్నారు పాల్గొన్నవారు ఎమ్మెల్యే తో పాటు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

